రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

గంజాయి పట్టివేత

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

శంకర్‌పల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త): ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 18 కేజీల గంజాయిని మోకిల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆటోలో ఉన్న గంజాయి, ఆటోతో పాటు నిందితుడు రాజు సింగ్‌ను అరెస్టు చేసి అతని మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మోకిల పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 21న ఒక వ్యక్తి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా హైదరాబాద్ నుంచి ఇంద్రారెడ్డినగర్‌కు తన ఆటోలో గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఆటో వెనుక సీట్‌లో ఒక ప్లాస్టిక్ సంచిలో సుమారు 18 కిలోల గంజాయిని కనుగొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

విద్యుత్ అధికారుల పర్యటన

విద్యుత్ సమస్యలపై అడిగి తెలుసుకుంటున్న విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ సీజీయం

కొడంగల్ రూరల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త)ః విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ సీజీయం ఆనంద్, వికారాబాద్ జిల్లా ఎస్ఈ జయరాజు, తాండూర్ డీఈ భానుప్రసాద్, కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, ఏఈలతో కలిసి కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో శుక్రవారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధామగుండంలో స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

ధామగుండాన్ని పరిశీలించిన కలెక్టర్

పూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : పూడూరు మండల కేంద్రం సమీపంలోని శ్రీ ధామగుండం రామలింగేశ్వరాలయాన్ని శుక్రవారం వికారాబాద్‌జిల్లా కలెక్టర్ సి నారాయనరెడ్డి సందర్శించి పరిశీలించారు.గత పదిసంవత్సరాల క్రితం ధామగుండం అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ సిగ్నల్‌కోసం కేంద్రప్రభుత్వానికి కేటాయించిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఈ విషయంపై పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ రామలింగేశ్వరాలయంతోపాటు ధామగుండానికి ఉన్న ప్రాముఖ్యతను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గ్రామాస్తులు ధామగుండం దేవాలయాన్ని అభివృద్ధిచేసేందుకు కృషిచేయాలని,గుడికి సంబంధించిన భూమిని సర్వేచేసి అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్,ఆర్డీఓ విజయకుమారి,తహశీల్దారు రమాదేవి వివిధ పార్టీల నాయకులు పిన్రిసంహ్మారెడ్డి, మల్లేశం, సత్యానందస్వామి,అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధి శ్రీనివాస్‌కు కేంద్రమంత్రి ఆశీస్సులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బుద్ధి శ్రీనివాస్

శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్ (జగ్గంగూడ-సంపన్‌బోల్) సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ హైదరాబాద్ రీజియన్ సలహా సభ్యులుగా నియమితులయ్యారు. శుక్రవారం ఆయన నియామకపత్రంను అందుకున్నారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ హైదరాబాద్ రీజియల్ ఆఫీసర్ శిఫాలి కుమార్ నియామక పత్రాన్ని బుద్ధి శ్రీనివాస్‌కు అందజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ-సంపన్‌బోల్ గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ హైదరాబాద్ రీజినల్ సలహా సభ్యులుగా రెండు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. దీంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్ ఆ కమిటీ సలహా సభ్యులుగా నియామకం కావటంతో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి, ఎంపి డాక్టర్ లక్ష్మణ్‌కు, సహకరించిన బిజెపి నాయకులందరికి బుద్ధి శ్రీనివాస్ దన్యవాదాలు తెలియజేశారు.

దర్గాకు వెళ్ళి దారి అక్రమణపై విచారణ చేపట్టాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం వెల్ఫేర్ కమిటీ సభ్యులు

కొడంగల్,డిసెంబర్ 22ప్రభాతవార్త

కొడంగల్ శివారులోని షేక్ షా పహడి దర్గాకు వెళ్ళే దారి అక్రమణపై సమగ్ర విచారణ చేపట్టాలని ముస్లిం వెల్ఫేర్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.ఈమేరకు వారు శుక్రవారం స్థానిక తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ శివారులోని సర్వే నెంబర్ 888,889ల పక్కనే గల గుట్టపై పురాతన కాలం నుంచి షేక్ షా దర్గా ప్రార్ధన స్థలం(మసీదు) పక్కనే మౌలాలీ దర్గా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఇట్టి దర్గాకు వెళ్లే దారి అక్రమణకు గురైందన్నారు.మొక్కలు చెల్లించేందుకు గాను దర్గా వెళ్ళే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.ఇట్టి విషయమై సమగ్ర విచారణ జరిపి దర్గాకు వెళ్ళేందుకు యధావిధిగా దారి కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎస్ఎం. గౌసన్ తదితరులున్నారు.

పందుల ఆరోగ్య పరీరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

ఘట్‌కేసర్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: పందుల ఆరోగ్య పరీరక్షణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా పశువైద్యాధికారి పి. శేఖర్, అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరంలో భాగంగా పందులకు సోకుతున్న క్లాసికల్ స్వైన్ ఫీవర్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. దాదాపు 120 పందులకు క్లాసికల్ స్వైన్ ఫీవర్ వ్యాక్సిన్ పంపిణీ చేసినట్ల మండల పశువైద్యాధికారి పద్మిని తెలిపారు. దాదాపు 29 మంది పందుల పెంపకం దారు లకు చెందిన 77 ఆడ పందులు, మరో 48 మగ పందులకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కాలేరు సురేశ్, ఎంపీటీసీ రవి, పశువైద్య సిబ్బంది శోభారాణి, శ్రీకాంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ తీస్తుంది..?

కాంగ్రెస్ సర్కార్ సీరియస్
చర్యలకు కసరత్తు షురూ..
గ్రామాల వారిగా డాటా సేకరణ
పల్లెల ప్రశాంతత కోసమే నివారణ

మాడ్గుల,డిసెంబర్22,ప్రభాతవార్త: గ్రామాల్లోని బెల్ట్ షాపులు మూసివేతకు ప్రభుత్వం కొరడ ఝులిపించనుంది. పల్లెల్లో మద్యం వాసన ముచ్చుకైన రాకూడదని ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి పగడ్బందీగా చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారి అయినట్లు సమాచారం.గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు ప్రతి గ్రామానికి పదుల సంఖ్యల్లో బెల్ట్ షాపులు వెలిశాయి. దాదాపు గ్రామాలల్లో 200 మందికి ఒక్క బెల్ట్ షాపు ఉన్నట్లు సమాచారం. దీంతో గ్రామాల్లో అధిక రేట్లకు మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు కూడా ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే బెల్ట్ షాప్ యాజమానులు విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నారు. మాడ్గుల మండలంలోనే వందల సంఖ్యల్లో బెల్ట్ షాపులు ఉన్నట్లు తెలుస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలలో పాదయాత్ర నిర్వహించిన సందర్భంగా బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల కలిగే అనర్థాలు ఆయన దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా యువత పిన్న వయసులో మద్యానికి అలవాటు పడుతున్నారని,దీనికి కారణం గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలేనని గుర్తించి ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వం బెల్ట్ షాపుల నివారణకు కృషి చేయడంతో పల్లెలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఓవైపు దోపిడి..మరోవైపు విచ్చలవిడి విక్రయాలు

ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో తమ అదృష్టం పరీక్షించుకున్న టెండర్‌దారులు వైస్ షాపులను దక్కిచుకున్న వారి దగ్గరినుండి బెల్ట్ షాపు నిర్వహకులు మద్యం తెచ్చుకుంటున్నారు.దీంతో బెల్ట్‌షాపు నిర్వాహకులు క్వార్టర్‌కు 25నుండి 30రూపాయలు, ఫుల్ బాటిల్‌కు 100నుండి 120రూపాయలు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు కూడా ఈ విషయంలో చూసిచూడనట్లుగా వ్యవహరిచడంతో కిరాణం షాపులు కాస్త మిని వైస్స్ షాపులుగా మారాయి.దీంతో బెల్ట్ షాపు నిర్వాహకుల వ్యాపారం మూడు మూవులు ఆరు కాయలుగా మారింది.

ప్రభుత్వ ఆదేశాలు జారీ..?

గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలని సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం మౌఖికంగా ఆదేశాలు జారి చేసినట్లు తెలుస్తుంది.ఈ విషయం అధికారులు బయటికి వెల్లడించక పోయినా పరోక్షంగా వారు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహకుల డాటా సేకరించినట్లు తెలుస్తుంది. దీంతో గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వహకులు అప్రమత్తం అవుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా బెల్ట్ షాపులను అరికట్టడంతో పల్లెల్లో ప్రశాంతత నెలకొంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సన్మానించిన టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర అధ్యక్షులు నరహరిరావు,పాల్గొన్న యూనియన్ నాయకులు

రెవెన్యూ మంత్రిని కలిసిన టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర అధ్యక్షులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర అధ్యక్షులు నరహరిరావు,పలువురు యూనియన్ నాయకులు కలిసి సన్మానించి అభినందించారు. శుక్రవారం ఇటీవల రెవెన్యూశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వారు సచివాలయంకు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఉన్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు నరహరిరావు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకరావటం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. జిల్లాల్లో పనిచేసే ఐఎస్ఓ, ఏడిలకు సమాన హోదా కల్పించాలని, ఆర్థిక భారం లేని జిల్లా పోస్టులను శాఖను రీ ఆర్గనైజేషన్ చేసి కేడర్ స్ట్రెంత్‌ను కేటాయించాలని కోరటం జరిగిందన్నారు. కొత్త జిల్లాలు ఏర్పడినా సిబ్బంది పూర్తి స్థాయిలో లేక పోవటం చేత రైతుల భూములు సర్వే చేయటం చాలా ఆలస్యం అవుతుందని, పూర్తి స్థాయిలో సర్వే పనులు చేయటానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని నరహరిరావు కోరటం జరిగిందన్నారు. దీర్ఘ కాలంగ పనిచేస్తున్న వారి బదిలీలను చేపట్టాలని, బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం మేమంత ప్రభుత్వానికి వెన్నంటి ఉంటామని తెలియజేశారు. రైతుల భూసమస్యల పరిష్కారం కోసం సర్వేశాఖలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరగ దీనికి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగ స్పందించారని, రానున్న రోజుల్లో సర్వే ల్యాండ్ డిపార్ట్‌మెంట్‌కు మంచి రోజులు రానున్నాయని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేయటం జరిగిందని టిజిఓస్ ఆ శాఖ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు నాయకులు వెళ్లి కలిసినట్లు తెలిపారు.

ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం

సస్పెన్షన్‌ను ఎత్తేయాలి
మేడ్చల్ కలెక్టరేట్ వద్ద సిపిఐ ఆందోళన

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త

పార్లమెంట్‌లో ప్రతిపక్ష (ఎంపి సభ్యులు) నాయకులను సస్పెండ్ చేయటం దారుణమని, వెంటనే వారి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా సిపిఐ సమితి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సిపిఐ నాయకులు విచ్చేసి నిరసన, ఆందోళన వ్యక్తం చేసి ఆ తరువాత జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పార్లమెంట్ భవనంలోకి చొరబడి కలర్ గ్యాస్‌లను విడుదల చేసిన ఘటన ద్వారా పార్లమెంట్ భవనం భద్రత వ్యవస్థ పూర్తిగ లోపించిందని దీనిపై ప్రధానమంత్రి, హోంమంత్రిలు సమాదానం చెప్పాలని డిమాండ్ చేస్తే నిరసనలు తెలిపితే 143మంది ఎంపిలను బిజెపి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని, ఇంత మంది ఎంపిలను సస్పెండ్ చేయటం దేశ చరిత్రలో లేదని సమాధానం చెప్పకుండ ప్రధాని, హోంమంత్రి స్పందించకపోవటాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసనలు, ఆందోళనలు తెలుపుతూ మేడ్చల్ జిల్లా సిపిఐ తరపున జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతిపత్రంను ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఉమామహేశ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో భద్రతపై మాట్లాడని ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలేనని అన్నారు. పాస్‌లు జారీ చేసి ఇంత రచ్చకు కారణమైన బిజెపి ఎంపిని సస్పెండ్ చేయకుండ దాడికి గల కారణాలు చెప్పాలని పార్లమెంట్‌లో డిమాండ్ చేసిన ఎంపిలను సస్పెండ్ చేయటం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం వంటి పార్లమెంట్‌పై బిజెపి హాయాంలోనే దాడులు జరుగుతున్నాయని, బిజెపి అంటేనే దేశభద్రత, రాజ్యాంగ భద్రత, పౌరుల భద్రతకు ప్రమాదకరమని ఎద్దేవా చేశారు. ప్రజల హక్కుల గురించి ఆలోచించకుండ నియంతగ పరిపాలిస్తే ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా సిపిఐ తమ నిరసను తెలియజేయాలని కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా సిపిఐ కార్యవర్గసభ్యులు శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గసభ్యులు శంకర్‌రావు, కృష్ణమూర్తి, లక్ష్మిహరినాథ్‌రావు, జిల్లా నాయకులు శ్రీనివాస్, రాములుగౌడ్, గిరిజన సామాఖ్య నాయకురాలు స్వరూప, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రమీల, రాములు, ఏఐటియుసి నాయకులు శ్రీనివాస్, రమేశ్, మహిళా నాయకురాలు రాజేశ్వరి, పద్మ, లక్ష్మి నారాయణ, సామెల్, చంద్రకాంత్, సత్తిరెడ్డి, ఇమామ్, లక్ష్మణ్, ఇస్తారి, రవి, యాదగిరి, బాబు, పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలంలో మిర్జా దాబా దగ్గర మండల కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇన్‌చార్జి కె.రామస్వామి

గ్రామ గ్రామానా సిపిఐ జెండాలు ఆవిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇన్‌చార్జి కె.రామస్వామి

మొయినాబాద్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: సిపిఐ 99వ వార్షికోత్సవాల సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ జెండాలను ఎగురవేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇన్‌చార్జి కె.రామస్వామి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ప్రభులింగం పిలుపునిచ్చారు. మొయినాబాద్ మండలంలో మిర్జా దాబా దగ్గర మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రామస్వామి, ఎం.ప్రభులింగం మాట్లాడుతూ ఈ నెల 26 వరకు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఎగురవేసి ఘనంగా వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. వచ్చే నూతన సంవత్సరంలో అధిక సభ్యత్వాలు నమోదు చేసి గ్రామ శాఖలను బలోపేతం చేయాలని కౌన్సిల్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి మాలారి సత్తిరెడ్డి, జిల్లా మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు వడ్ల మంజుల, రైతు నాయకుడు కె చారి, ప్రజా సంఘాల నాయకులు టి యాదగిరి, మల్లారెడ్డి, కె ఆనంద్, ఆర్.సత్య గౌడ్, లలితమ్మ, సుగుణమ్మ, రమాదేవి, ఆర్ నరసింహారెడ్డి, పి.శ్యాం సుందర్, ఎండి జలీల్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం వినతి ఉపసంహరణ

ఆర్డిఓకు విన్నవించిన ఎంపిటిసిలు

అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్డివోకు తెలిపిన ఇద్దరు ఎంపిటిసిలు

తలకొండపల్లి డిసెంబరు22,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌పై ఈనెల 20న మండలంలోని ఏడు మంది ఎంపిటిసిలు కలిసి ఎంపిపై అవిశ్వాస తీర్మానం ఆర్డిఓకు వినతిపత్రం అందించారు.శుక్రవారం తలకొండపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి పెరుమాండ్ల హేమ రాజు,చౌదర్‌పల్లి ఎంపిటిసి మాడుగుల పెంటమ్మలు అవిశ్వాసంపై తాము చేసిన సంతకాలను ఉపసంహరించుకుంటున్నామని కందుకూర్ ఆర్డివో సూరజ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళా ఎంపిటిసిలు మాట్లాడుతూ...తాము ఎంపిపి తిరమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు తమకు తెలియదని, తాము స్వతంత్రంగా తమ ఇష్ట ప్రకారం అవిశ్వాస తీర్మానంపై పెట్టిన సంతకాలను ఉపసంహరించుకుంటున్నామని ఎంపిపిగా తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ఉండాలని వారు ఆర్డివోకు విన్నవించారు.తలకొండపల్లి మండలంలో మొత్తం12 ఎంపిటిసి స్థానాలకు గాను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ,మిత్రపక్షాలతో కలిసి 9 ఎంపిటిసి స్థానాలను గెలుపొందారు.కేవలం మూడు స్థానాలకే పరమితమైన అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా నిలిచింది.దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎంపిటిసిలతో పాటు జడ్పిటిసిగా ఉప్పల వెంకటేష్ గెలుపొందారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన అనుచర వర్గంతో కలిసి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు.దీంతో కొంతమంది ఎంపిటిసిలు ఉప్పల వెంకటేష్‌పై వ్యతిరేకంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ జరిగిన ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపునకు కృషి చేశారు.ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపొందడంతో ఉత్సహంతో ఉన్న ఎంపిటిసిలు ఈనెల 20న కందుకూరు ఆర్డివోను కలిసి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు వినతిపత్రం అందించారు.దీంతో శుక్రవారం చౌదర్‌పల్లి ఎంపిటిసి మాడుగుల పెంటమ్మ,బిజెపి నుంచి గెలుపొందిన తలకొండపల్లి ఎంపిటిసి పెరుమల్ల హేమరాజు,ఇద్దరు ఎంపిటిసిలు అవిశ్వాసంపై పెట్టిన సంతకాలను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్డివోను కలిసి తెలియజేశారు. ఈ విధంగా అవిశ్వాస తీర్మానంపై మొత్తం ఏడు మంది సంతకాలు చేయగా ఇద్దరు ఎంపిటిసిలు ఉపసంహరించుకోవడంతో 5మంది ఎంపిటిసిలు మాత్రమే ఉండడంతో అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు కాకుండా పోయినట్లు పలువురు మండల ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ ఖర్చుల వివరాలు సమర్పించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖచ్చితంగ ఫలితాలు వెలువడిన 30రోజుల లోపు ఎన్నికల వ్యయ ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరాలతో సమ ర్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు, ఏజెంట్లకు వ్యయ ఖర్చుల వివరాలను అందజేయటానికి ముందు ఎన్నికల వ్యయ నియంత్రణ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌మూర్తి, సంబంధిత నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులు, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు సైదులు, శ్యామ్ ప్రకాశ్, అభ్యర్థులు, వారి ఏజెంట్లు, పలువురు అధికా రులు పాల్గొన్నారు.

దళితబంధు లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందించాలి

కొడంగల్,డిసెంబర్ 22ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా రెండవ విడత దళితబంధు పథకంలో ఎంపికైనా లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందించాలని దళితబంధు లబ్ధిదారులు డిమాండ్ చేశారు.ఈమేరకు శుక్రవారం వారు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఐదు నెలల క్రితం దళిత బంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరీ కావడం జరిగిందన్నారు. బెనిఫిషర్ ఐడీ కేటాంచినా ఎన్నికల కోడ్ కారణంగా దళిత బంధు నిలివేశారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసినందున దళితుల జీవనోపాధి కోసం ఏర్పాటు చేసిన దళితబంధు దళితుల జీవితాల్లో వెలుగులు నింపి పథకం మంజూరైన లబ్ధిదారులకు తక్షణమే ప్రొసిడింగ్‌లు అందించాలని అదనపు కలెక్టర్‌కు అందించిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం నాయకులు మహాదేవి,ఆశ్విని

రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త ఃి

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని అధికారికంగా జరిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లం మహాదేవి మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాల క్రితం అప్పటి పరిస్థితులు మహిళలను వంటింటికి అంకితం చేసి బయట సమాజాన్ని చూడకుండా ఆంక్షలు విధించే ఆనాటి సమాజంలో తన భర్త ద్వారా చదువు నేర్చుకొని వేలాదిమంది మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన గొప్పతల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. అలాంటి ఆ తల్లి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌ను కోరగా అతను సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి, తొందరలోనే మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయిపూలేల జయంతులను అధికారికంగా ప్రభుత్వం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఈవిషయమై మీకు పూర్తి హామీ ఇస్తున్నానని అనడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సంక్షమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని ముదిరాజ్‌తో పాటు కొన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన ఆంజనేయశర్మ

మంత్రి సురేఖను సన్మానిస్తున్న చాకరిమెట్ల చైర్మన్ ఆంజనేయశర్మ

శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయిని ఆంజనేయశర్మ హైదాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందుతున్న చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం విశేషాలను చైర్మన్ ఆంజనేయ శర్మ మంత్రి కొండా సురేఖకు వివరించారు. చాకరిమెట్ల దేవస్థానాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తప్పకుండా సందర్శిస్తానని అన్నట్లు చైర్మన్ ఆంజనేయశర్మ మీడయాకు తెలిపారు.

మెదక్ పార్లమెంట్ నుండి పోటీ చేసే అవకాశం ఇవ్వండి

-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన అంకగల్ల సహదేవ్

పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరుతున్న అంకగల్ల సహదేవ్

అమీన్‌పూర్, డిసెంబర్22 ప్రభాతవార్త:

బీజేపీ అభ్యర్థిగా మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సభ్యులు అంకగల్ల సహదేవ్ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ టికెట్ విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించి టికెట్ ఇవ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. తాను కొన్ని సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి విధేయులుగా పనిచేస్తూ నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని, పార్టీలో వివిధ పదవలు చేపట్టడం ద్వారా కార్యకర్తలకు అండగా నలిచి భరోసా ఇవ్వడం జరిగిందని చెప్పుకొచ్చారు.

బిజెపి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండించాలి

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్‌సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులు 146 మందిని సస్పెండ్ చేయాడాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఎం అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్లమెంటు భవనానికి భద్రత లేకుండా పోయిందన్నారు. భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు, కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో పార్లమెంటులో లోక్ సభలో నుంచి 146 మంది ప్రతిపక్షాల ఎంపిలను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్లుగా స్పీకర్ ప్రకటించడం ఎమిటని ప్రశ్నించారు.146 ఎంపిలను సస్పెండ్ చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, బండకింది అరుణ్‌కుమార్, రెడ్డమైన అరవింద్, కొండం సంజీవ్‌కుమార్, దాసరి సురేష్, దాసరి సురేష్, గుండె పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

దేశంలోనే పత్తి సాగులో రాష్ట్రం మూడో స్థానం

-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

మర్కుక్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

దేశంలోనే పత్తి సాగులో మహారాష్ట్ర, గుజరాత్ మొదటి, ద్వితీయ స్థానాలలో ఉండగా ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం మర్కుక్ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. రైతులు వీక్షించడానికి స్టాళ్ళను ఏర్పాటు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ నల్కర్ మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు అవుతున్నప్పటికీ ఉత్పత్తి శక్తి తక్కువగా ఉండడం, ఉత్పత్తి శక్తిని పెంచడానికి సిఎస్ఐఆర్ నాగ్‌పూర్ వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతి ప్రాజెక్టును చేపట్టి సిద్దిపేట జిల్లాలో 700 ఎకరాలకు పైగా పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ పల్లవిలు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో వంగడాలు పంట కాలం తక్కువగా ఉండడం వల్ల కాయలు మరియు పూత త్వరగా పూస్తూ 20 నుండి 30 వరకు కాయలు వస్తాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతిలో రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్ధతిలో ఎకరాకు 25 నుండి 30 కేజీల విత్తనం అవసరముంటుందని, నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందన్నారు. నారుమడికి రూ.2వేలకు పైగా ఖర్చు కాగా వరి నాటు కోసం ఎకరాకు కూలీల ఖర్చు రూ.5 నుండి 6 వేల ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరానికి 8 నుండి 10 కిలోలు విత్తనం అవసరమవ్వగా కూలీలు ఖర్చు అసలే ఉండదని, ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు విత్తనం వేసుకోవచ్చన్నారు. దీంతో ఎకరానికి 6 వేల నుండి 8వేల ఖర్చు మిగులుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అనిల్‌కుమార్, ఏఓలు నాగేందర్‌రెడ్డి, వసంతరావు, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రవి, ప్రతాప్‌రెడ్డి, ఏఈఓలు విష్ణువర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గణిత మేళాతో గ్రామీణ విద్యార్థులకు మేలు : విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

గణిత మేళాను ప్రారంభిస్తున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామనుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణిత మేళను ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెరిగి గణిత సమస్యలను సులభంగా చేయగలుగుతరన్నారు. గణిత నమూనాలతో మేళాను ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు రూపొందించిన 60కి పైగా నమూనాలను పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురి, హచ్ఎం విఠల్ నాయక్, ఉపాధ్యాయులు రామస్వామి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు హరతి, కనకయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజా వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దుద్దెడ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు పుష్పాంజలి ఘటించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు శశిధర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీదేవి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాలలో

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితశాస్త్రం మానవులతో విడదియరాని సంబంధం కలిగి ఉందన్నారు. గణిత శాస్త్రంను విద్యార్థులు ఇష్టంగా నేర్చుకొవాలని సూచించారు. గణిత మేళాను నిర్వహించడానికి ముఖ్య కారణమైన గణిత ఉపాధ్యాయుడు విజేందర్‌రెడ్డిని అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పెద్ద సాయిగారి యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ మల్లేశం, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సంఘాలను బలోపేతం చేయాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న

కోహేడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

మత్స్యకారులు అర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాక అధ్యక్షులు పిట్టల రవీందర్, ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. కోహేడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ (ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ అధ్వర్యంలో మత్స్యకార సంఘం ఏర్పాటులో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయని ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధి మూగ జయశ్రీ తెలిపారు. సంఘాల్లో ప్రతి మత్స్యకారుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఆలయాల ముస్తాబు

గజ్వేల్ టౌన్/వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని వర్గల్ మండలకేంద్రంలోని శ్రీ విద్యాధరి క్షేత్రంతో పాటు మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి దేవాలయాన్ని, గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయం, శ్రీ వెంకటేశ్వరాలయంతో పాటు వివిధ ఆలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా వెళ్ళి స్వామివారలను దర్శించుకోవడానికి భక్తులు శనివారం తెల్లవారుజాము నుండే ఆలయాలకు వెళ్ళడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నాచగిరిలో అయ్యప్ప మహా పడిపూజ

ప్రతాప్‌రెడ్డిని సన్మానించి క్యాలెండర్ అందజేస్తున్న గురుస్వామి

వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

నాచగిరిలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వామి మహా పడిపూజను స్వాములు భక్తిలతో నిర్వహించడం జరిగిందన్నారు. నియమనిష్టలతో స్వామివారి మాలను వేసుకున్న స్వాములకు అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు ప్రతాప్‌రెడ్డిని శాలుతో సన్మానించి అయ్యప్పస్వామి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పల్లవి ప్రశాంత్‌కు బాసటగా హరీష్‌రావు

గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

బిగ్‌బాస్ సీజన్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్ మంగళవారం రాత్రి కొల్గూరులో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఇట్టి విషయంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పల్లవి ప్రశాంత్‌కు బాసటగా ఉంటానని వారి కుటుంబసభ్యులకు ఫోన్‌లో ధైర్యం చెప్పారు. ప్రశాంత్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. హరీష్‌రావు ఆదేశాలతో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కొల్గూరు ఎంపిటిసి గొడుగు జ్యోతి స్వామిలు చంచల్‌గూడ జైలులో ఉన్న ప్రశాంత్‌ను కలిసి అనంతరం వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పినట్లు తెలిపారు.

బేగంపేట పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్,డిసెంబర్22 ప్రభాతవార్త

రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని అంగరంగ వైభవంగా వేడుకనునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల విధ్యాధికారిని నర్సమ్మ, గ్రామ సర్పంచ్ మద్దపవీన్ లు హజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ లను వారు ప్రారంభించారు.కార్యకమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి,ఎంఎన్ఓ సత్యనారాయణ,ఎస్ఎంసీ చైర్మన్ స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు

పేదలకు సేవ చేయడమే తమ ట్రస్టు లక్ష్యం : లక్ష్మణ్

గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎనలేని సేవలు అందిస్తున్నామని చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం తలకొక్కుల చంద్రకళ 8వ వర్ధంతి సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో 120 మంది పేదలకు స్టీల్ బకెట్లను అందజేయడం జరిగింది. అనంతరం ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మా ట్రస్టు ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వినూత్న సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేపడుతున్నామని, నిరుపేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి తలకొక్కుల దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి, స్వరూప, శ్రీలత, ఆడెపు వెంకటలక్ష్మి, కృష్ణమూర్తి, కె.సరోజినిదేవి, అంబటి రాంప్రసాద్, టి.మణికాంత్, డాక్టర్ కృష్ణకాంత్, సతీష్, గజ్వేల్ మార్కండేయ దేవాలయ ప్రతినిధులు దేవులపల్లి రాజారాం, మాదాసు జగదీశ్వర్, దొంతుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత జాతీయ స్థాయి వరకు ఖ్యాతి పెంచాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

భారత దేశం అత్యధిక యువ జనాభా కలిగిన దేశం అని సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శాద సత్యనారాయణరెడ్డి అన్నారు. జిల్లా యువజన సంక్షేమశాఖ అధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో యువత యొక్క పాత్ర అమోఘమైందని రాష్ట్ర సాధనలో యువతి, యువకులు చేసిన పోరాట ఫలితమే స్వరాష్ట్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. తెలంగాణ సాంస్కృతి వైభవాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆచరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహిత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింహులు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతీ యువకులను సాంస్కృతిక రంగాల్లో అలాగే క్రీడ రంగాల్లో రాణించడానికి ప్రత్యేకమైన పాలసీని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పర చాలన్నారు. యువజన సంక్షేమ, క్రీడల శాఖ అధికారి జొన్నల నాగేందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంటెంట్ కిరణ్‌కుమార్, యువజన అవార్డు గ్రహీతలు సుభాష్‌చంద్రబోస్, అధికం రాజు, న్యాయ నిర్ణయేతలు బాలకిషన్, మహేందర్, ముక్కపల్లి శ్రీనివాస్, స్వామి, యువజన సంక్షేమశాఖ సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, నాగార్జున, ప్రవీణ్, జైన్ విజయ్, వివిధ గ్రామాల యువతీ, యువకులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన 8 విభాగాల వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపానున్నారు.

జిల్లా యువజన ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో కీర్తి

-న్యాక్ గ్రేడ్ సాధించిన డిగ్రీ కళాశాల

-సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఎన్నో యేండ్ల కీర్తి కలిగిన ఎంతో మంది చదివి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో కీర్తి ఘటించింది. న్యాక్ గ్రేడింగ్‌లో మరో ముందడుగు వేసింది. ఇటీవల న్యాక్ బృందం సిద్దిపేట డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ డిగ్రీ కళాశాల ఏ+ గ్రేడ్‌గా గుర్తింపునిచ్చారు. రాష్ట్రంలో ఖమ్మం మొదటి స్థానంలో నిలువగా సిద్దిపేట డిగ్రీ కళాశాల రెండో స్థానంలో నిలిచింది. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్‌లో ఏ+ గ్రేడ్‌తో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ఎంతో శ్రమతో కళాశాలను వరుసగా నాల్గోవ సారి న్యాక్ గుర్తింపును పెంచుకుంటూ పోతున్న అధ్యాపకుల కృషికి అయన అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కళాశాలకు మరిన్ని గుర్తింపులు తీసుకరావాలన్నారు. సమిష్టి కృషికి పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

రవీందర్‌నాయక్‌కు ఘనంగా సన్మానం

రవీందర్‌నాయక్ సన్మానిస్తున్న నారాయణఖేడ్ డివిజన్ డాక్టర్లు రాజేశ్వర్ అమృత్‌రాజు తదితరులు

నారాయణఖేడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకులుగా నూతనంగా నియామకమైన డాక్టరు బి.రవీందర్‌నాయక్ బాధ్యతలు స్వీకరించడంతో రాష్ట్ర ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో నారాయణఖేడ్ డివిజన్ డాక్టర్లు రాజేశ్వర్, డాక్టరు అమృత్‌రాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ప్రధాన కార్యాలయంలో డాక్టరు బి.రవీందర్‌నాయక్‌కు నారాయణఖేడ్ డివిజన్ డాక్టర్లు పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జట్ల బాస్కర్, ముంతాజ్‌అలీ, పాల్గొన్నారు.

కవ్వంపల్లిపై అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

బెజ్జంకి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

రాష్ట్ర శాసన సభలో గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణపై ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు మెట్ట నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. సభ కేవలం సమస్యల పరిష్కారానికే తప్ప సవాల్లు చేయడానికి కాదనే విషయం అక్బరుద్దీన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

సృజనాత్మకతతో యోచించి ఉన్నతంగా ఎదగాలి

హుస్నాబాద్,డిసెంబరు22,ప్రభాతవార్త

జాతీయ సేవావిభాగం ఆధ్వర్యంలో హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం గణితశాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి రవిందర్,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డి కరుణాకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణితశాస్త్ర ప్రాముఖ్యతను తెలియ చేస్తూ విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిస్తూ అవగాహర చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడమే కాకుండా ఉత్తమ ఫలితాలను సాధించి ఇంజినీరింగ్‌తో పాటు వైద్యరంగంలో సైతం రాణించేలా వైద్యకోర్సులను అభ్యసించేలా మంచి ర్యాంకులను సాధించే అవకాశాలను ఒడిసిపట్టుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉపన్యాసకబృందంలో ఎస్ కవిత,కె స్వరూన,ఎ సంపత్,గన్నెబోయిన కవిత,రాజేంద్రప్రసాద్,వాలంటీర్లు పాల్గొన్నారు.

జిడిఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఎలైట్ ఎక్స్‌పో వేడుకలు

గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ హైస్కూల్‌లో శుక్రవారం ఎలైట్ ఎక్స్‌పో-2023 వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో పోలింగ్‌పై అవగాహన కోసం నమూనా ప

బార్వాద్ గ్రామంలో ముందస్తు క్రిష్టమస్ వేడుకలో కేక్‌కట్ చేస్తున్న పాస్టర్, యాకోబు

బార్వాద్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

కోట్‌పల్లి,డిసెంబరు 22, ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో శుక్రవారం నాడు ముందస్తు ఏసుక్రీస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా ఎస్సీ కాలనీలో పురుషోత్తం కుటుంబంతో విశ్వాస బృందం మరియు క్రీస్తు జనన విధానాన్ని పాస్టర్ యాకోబు గారిచే వాక్య పరిచర్య చేసి అనంతరం కేకు కట్‌చేసి గ్రామంలో ఉన్న వృద్దులకు చీరల పంపిణీ చేశారు. యువకులు నరేందర్‌రెడ్డి, కిట్టు, రాఘవేంద్ర, మోయిన్, మహేష్, అభిషేక్, శ్రీనివాస్ పాల్గొన్నారు,

మోత్కుపల్లిలో మల్లన్న జాతర ఉత్సవాలు

మోత్కుపల్లి గ్రామంలో మల్లన్న స్వామి విగ్రహ ఉరేగింపులో నృత్యాలు చేస్తున్న పోతురాజులు

కోట్‌పల్లి,డిసెంబరు, 22 ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఘపంగా మల్లన్న జాతర ఉత్సహలో భాగంగా శ్రీ మేడలమ్మ, కేతమ్మ, సమేత మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విగ్రహాలు ఉరేగించారు. పోతురాజులు నృత్యాలు చేస్తు భక్తులను ఆకట్టుకున్నారు. శనివారం నాడు ఉదయం యజ్ఞలు మరియు ఆదివారం నాడు విగ్రహ ప్రతిష్టపాన మల్లన్న స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు. పోతురాజులు సాంస్కృతిక నృత్యాలు, ప్రజలను అందిరినీ ఆకర్షించాయి, ఈకార్యక్రమంలో సర్పంచు పి, పాండురంగారెడ్డి, ఉప సర్పంచు సురేష్, కారబార్ అ శోక్, భక్తులు మదావరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రాజు, జనార్ధన్‌గౌడ్, రాములుగౌడ్, తదితరులు భక్తులు పాల్గొన్నారు,

విద్యార్థుల్లో ఉన్న మాథ్స్ భయంను పోగొట్టాలి

చేవెళ్ల కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి

రామానుజన్ జయంతిని పురస్కరింమకుని ఆయన చిత్రపటానికి పూలమాలు వెసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి,ఉపాధ్యాయురాలు శ్వేత

చేవెళ్ళ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

విద్యార్థుల్లో మ్యాథ్స్ పట్ల గల భయంను పోగోట్టాలని చేవెళ్ల కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి సూచించారు.శుక్రవారం చేవెళ్ల కెజిబివి పాఠశాలలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మాథ్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా చేవెళ్ల కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు లెక్కలను సులబంగా నెర్పిం చాలని అన్నారు. గణితంపై గల భయంను పోగోట్టే పద్దతులను ఉపాధ్యాయులు అవలంబించాలన్నారు. తేలికగా లెక్కలు నెర్చుకునే ప్రక్రియలను ప్రోత్సహించాలన్నారు. గణితంపై విద్యార్థులు చేసిన ఎగ్జిబిషన్‌ను ఉపాధ్యాయులందరు పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఎ.శ్వేత, మంజుల, వసుద, ప్రవీణ, స్వరూప, బాలమణి, సబిత తదితరులు పాల్గొన్నారు.

ప్రేమామృతమూర్తికి శ్రద్ధాంజలి

-దినకర్మలో పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు

నందిగామలో దివంగత వంకాయల కౌసల్య దేవికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తదితరులు

నందిగామ డిసెంబరు22,ప్రభాతవార్త : ఆపదలో సాపదలో,పెళ్లిలో పేరంటాలలో ,కాష్టాల్లో,అత్యవసర విపత్కర సమయాల్లో తలుపు తట్టిన వారికి నేనున్నానంటూ ఆదుకున్న ప్రేమామృతమూర్తి దివంగ త వంకాయల కౌసల్యాదేవికి పలువురు రాజకీయ ప్రముఖులు ,అధిక ారులు,అభిమానులు,బంధుమిత్రులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. నందిగామ మండల కేంద్రానికి చెం దిన మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి మాతృమూర్తి వంకాయల కౌసల్యాదేవి దిశదిన కర్మకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు,అధికారులు, పారిశ్రామి కవేత్తలు, హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ కేశంపేట ఎంపిపి రవీందర్ యాదవ్,షాద్‌నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త దేవేందర్ యాదవ్,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, ఎంపి టిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమారస్వామి గౌడ్,చల్కారెడ్డి,రేగొండ రవీందర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,కమ్మదనం కృష్ణా రెడ్డి,దూసుకళ్ రాజు,హైదరాబాద్ రాజు,అడ్వకేట్ మాడ్గుల విక్రమ్ శర్మ,శ్రీనివాస్ రెడ్డి,రాఘవేందర్ చారి,వంకాయల రామకృష్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి,రాధాకృష్ణా రెడ్డి,రఘునందన్ రెడ్డి,రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి,సుబ్బు,లక్ష్మమ్మ,సువర్ణ జయమ్మ,మణికు మార్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి,ఎర్ర అంజయ్య గౌడ్, కృష్ణా రెడ్డి,కుందారం వెంకటరెడ్డి,బండారు కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

నేడు అయోధ్య రాముని అక్షింతలు వితరణ

శంకర్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాముని స్పర్శ అక్షింతల వితరణ ఈ నెల 21 శనివారం జరుగుతుందని తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. శంకర్‌పల్లి రామమం దిరంలో జరిగే ఈ కార్యక్రమం ఆ రోజు ఉదయం పది గంటలకు జరుగుతుందని తెలిపారు. సమీపంలోని గ్రామాల నుంచి రామ భక్తులు పాల్గొని అక్షింతలు, కరపత్రాలు, రాముని పటం తీసుకుని వెళ్లాలని తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది.

శ్రీనివాస రామానుజన్ యువతకు ఆదర్శం

ఘనంగా జయంతి వేడుకలు

కొడంగల్,డిసెంబర్ 22ప్రభాతవార్త

కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లి జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్స వాన్ని ఘనంగా జరుకున్నారు.గణిత దినోత్సవ ప్రాము ఖ్యతను ఉపద్యాయులు వివరిస్తూ అధునిక గణిత శాస్త్రం లో భారతదేశం తరపున విశేషమైన కృషి చేసిన శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్స వాన్ని జరుపుకోవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాస, పాటలు,కవితలు,నృత్యాలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు శ్యామలమ్మ,ఉపాద్యాయులు అనంతలక్ష్మీ,ముత్యప్ప,సత్య,గీత,నరేందర్,అంజ్యానాయ క్,శక్లాదేవి,శ్రీనివాస్,శంకరయ్య,భ్రమరాంభ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణంలోని అక్షరహైస్కూల్‌లో గణిత దినో త్స వాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ గణిత ప్రయోగాలతో అలరించారు.అనంతరం స్వయం పరిపా లన దినోత్స వాన్ని జరుపుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత చరిత్రను పాఠశాల ప్రిన్సిపాల్ డివీ.నరేష్‌రాజ్ విద్యార్థులకు వివరించారు.

గణితంలో మెలుకువలు నేర్చుకోవాలి

కందవాడ ఉపసర్పంచ్ కావ్యకృష్ణగౌడ్

చేవెళ్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థులు గణితం లో మెలుకువలు నేర్చుకోవాలని కందవాడ ఉప సర్పంచ్ కావ్యకృష్ణగౌడ్ తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండలం లోని కందవాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనం గా గణిత దినోత్సవంను నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని సబ్‌జెక్ట్‌కి మూలం గణిత శాస్త్రం అని,గణితం వచ్చిన వాళ్లు మిగితా అన్ని సబ్‌జెక్టుల్లో రాణించగలరన్నారు. పిల్లల్లో తార్కిక శక్తి అభివృద్ధికి గణిత శాస్త్రం మాత్రమే ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ గణిత శాస్త్రం మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ఎగ్జిబీషన్‌ను ఉపాధ్యాయులతో కలిసి తిలకించారు. ప్రధానోపాధ్యా యు రాలు వరలక్ష్మీ, పాఠశాల చైర్మన్ ఇలిషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరేందర్, గణిత ఉపాధ్యాయురాలు రజినీపాల్గొన్నారు.

వెల్జాల్‌లో జాతీయ గణిత దినోత్సవం

తలకొండపల్లి డిసెంబరు22,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని విజేత హైస్కూ ల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామా నుజన్ పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులతో అతని చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులతో గణిత శాస్త్ర అవశ్యకత,అవిర్భావం గురించి విద్యార్థులకు పాఠ శాల కరస్పాండెంట్ స్వప్న తెలియజేశారు.ఈ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

బంట్వారం,డిసెంబర్ 22 (ప్రభాతవార్త) : విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఈఓ చంద్రప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాఠశాలలో గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు బొప్పునారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహిం చిన గణిత ప్రయోగాలన ు ఎంఈఓ చంద్రప్ప సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలియ

మాంటీసోరి ఉన్నత పాఠశాలలో ప్రదర్శన తిలకిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

జేశారు.ఉపాధ్యాయులు వెంకటయ్య సుదర్శన్ బండ్య య్య రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

విద్యార్థులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకో వాలని మాంటీసోనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రం లోని మాంటీసోరి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామా నుజన్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణితశా స్త్రవేత్త అని అన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ మహే ష్‌యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రావులపల్లి పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణగౌడ్

రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బొపునారం పాఠశాలలో విద్యార్థుల గణిత ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఈఓ చంద్రప్ప

అంగరంగ వైభవంగా బొడ్రాయి,ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

పూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి అనుబంధ గ్రామం చెంచుపల్లిలో శుక్రవారం బొడ్రాయి,ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా గత రెండు రోజులపాటు సామూహిక యజ్ఞాలు నిర్వహించగా,చివరిరోజు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్ర మాలతో పాటు సుప్రభాతసేవ,ముఖ్యదేవతా దేవతా మూలమంత్ర హోమాలు, యంత్ర స్థాపనము,విగ్రహస్థాపనము,ప్రణప్రతిష్ఠ.పూర్ణాహుతి,అలంకారం హారతి, ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ, కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భం గా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్త నలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనజావేణుగోపాల్,ఎంపిటిసి సురేందర్ ముదిరాజ్,

చెంచుపల్లిలో జరిగిన సమూహిక యజ్ఞంలో పాల్గొన్న భక్తులు తదితరులు

మాజీ సర్పంచ్ జె.రాములు,బుచ్చన్న,సీనియర్ నాయకులు నరేందర్,పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఇండ్లను కూల్చివేయడం దారుణం: ఎంపీపీ

కాచవాని సింగారంలో ప్రభుత్వ అధికారులచే కూల్చివేతకు గురైన బాధితురాలితో మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ నేత, ఎంపీపీ వై సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: పేద ప్రజల ఇండ్లను కూల్చివేయ డం సరియైన చర్యకాదని ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంతో పాటు జంట మున్సిపాల్టీల్లో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ కట్టడాలను గత కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు కూల్చివేతకు పాల్పడుతున్నారు. తాజాగా మండలంలోని కాచవాని సింగారంలో శుక్రవారం ఆరు ఇండ్లను రెవెన్యూ అధికారులు తహసీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్యన జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేశారు. సమాచారం అందుకున్న బీజేపీ నాయకుడు ఎంపీపీ కాచవాని సింగారంలోని అధికారులు ఇండ్లు కూల్చివేసిన ప్రాంతా న్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటానని బీద ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ఉద్యమిస్తానని అన్నారు. పేదలు ఇండ్లు కట్టుకోవ డానికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చి అండగా నిలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంబడి బీజేపీ నాయకులు బస్వరాజు గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్, నాయకులు శివరాజ్ గౌడ్, రామకృష్ణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవలో మహిళలు

పోటోరైటప్: శ్రీవారి సేవలో తాండూరు మహిళలు

పెద్దేముల్, డిసెంబరు 22, ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి సేవలో పాల్గొనెందుకు తాండూరు నుంచి మహిళలు తరలివెళ్ళారు. రజనీ ప్రవీణ్ పటేల్ అధ్వర్యంలో 40 మంది మహిళలు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి సేవ చేయటకు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవ చేయుటకు తమకు అవకాశం దొరికినందుకు చాల సంతోషంగా ఉందని అన్నారు. కోరిన కోర్కెలు తీర్చె ఏడుకొండల వెంకన్న, కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమలేశుని సన్నిధిలో శ్రీవారి సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి సన్నిధిలో ఉండి సేవ చేయడం తమ పూర్వజన్మ సృకృతం అని హర్షం వ్యక్తంచేశారు.

పెండింగ్ అభివృద్ధి పనులపై సమీక్ష

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: ఘట్‌కేసర్ మండలం లోని కాచవాని సింగారం పంచాయతీ సర్వసభ్య సమావేశం సర్పంచ్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. గ్రామంలో అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొ న్నారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, ఉప సర్పంచ్ గీత, కార్యదర్శి డి. వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు తడి పొడి చెత్తను వేరు చేసి చెత్తబండిలో వేయాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: తడి పొడి చెత్త వేర్వేరుగా వేయుటకు ఘట్‌కేసర్ మున్సిపల్ 1 వ వార్డు కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి శుక్రవారం ఇంటింటికీ తిరిగి క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. మున్సిపల్ 1 వ వార్డు కౌన్సిలర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియుం డాలని అన్నారు. తడి చెత్తను ఒక బుట్టలో, పొడి చెత్తను మరో బుట్టలో వేసి చెత్త బండిలో వేసి కాలనీతో పాటు తమ ఇంటి పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు బత్తిని రమణ, అశ్విని, కన్యాకుమారి, ఐటీసీ సభ్యులు రామకృష్ణ, అనురాధా తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలి

రిటైర్డ్ జడ్జి సాంబశివరావు

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న రిటైర్డ్ జడ్జి సాంబశివరావు

చేవెళ్ల,డిసెంబర్ 22 ప్రభాతవార్త : వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని రిటైర్డ్ జడ్జీ సాంబశివ రావు పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్లలోని మున్సిఫ్ కోర్టు ఆవరణ లో ట్రాఫిక్ లోక్ అదాలత్‌ను చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహ నదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని తెలిపారు. లేని యెడల అట్టివారిపై చట్టపరమైన చర్యలు,కేసులు తప్పవన్నారు. మొత్తం 130 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సైదులు, ఎస్ఐ విఠల్ రెడ్డి, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆందోళన

శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త

పార్లమెంట్‌లో కొందరు చొరబడి పొగదాడి చేసిన విషయంపై, దేశ భద్రత వ్యవస్థ తీరుపై ప్రశ్నించినందుకు ప్రతిపక్ష పార్టీల ఎంపిలను బిజెపి ప్రభుత్వం సస్పెండ్ చేయటం శోచనీయమని జిల్లా సిపిఎం నాయకులు ఎం.నరేశ్, శామీర్‌పేట మండల సిపిఎం నాయకులు ఎం.కిష్టప్పలు విమర్శించారు. శుక్రవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద దేశ వ్యాప్త పిలుపుతో సిపిఎం నాయకులు విచ్చేసి ఆందోళన వ్యక్తం చేసి నిరసనలు తెలియజేశారు. అల్లరిమూకలు పార్లమెంట్‌లోకి చొరబడటం, వారికి బిజెపి ఎంపినే పాసులు ఇవ్వటం ఈ సంఘటనకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన బిజెపి ఎంపిని సస్పెండ్ చేయాలని సభ్యత్వంను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆ తరువాత శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రాన్ని సిపిఎం నాయకులు కలిసి అందజేశారు..

తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసిన మండల సిపిఎం నాయకులు ఎం.కిష్టప్ప,జిల్లా సభ్యులు ఎం.నరేశ్, పలువురు నాయకులు

ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు

ఘట్‌కేసర్ శ్రీ బాలాజీనగర్ కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు పావనిజంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీ బాలాజీనగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు పావనిజంగయ్య యాదవ్‌లు పాల్గొని స్వామి వారి కల్యా ణోత్సవాన్ని జరిపించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారికి భక్తి శ్రద్ధలతో నిర్వహించి గీత యజ్ఞం, శ్రీ కృష్ణలీలా కల్యాణం, గీతా మందిరంలోని శ్రీ రాధాకృష్ణుల స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సదానంద యోగిశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు. స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

మృతుని కుటుంబానికి టిపిసిసి పరామర్శ

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్, డిసెంబరు 22 ప్రభాతవార్త : కడ్తాల్ మండల పరిధిలోని ముద్వీన్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు శివకుమార్ తాత దోనాదుల మల్లయ్య మరణ వార్త తెలుసుకుని వెళ్ళి మల్లయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి 5 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, మం డల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్యనాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహా, మాజీ సర్పంచ్ యాదయ్య, నర్సింహా, సురెందర్‌రెడ్డి,స్వామి, నర్సింహా, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కడ్తాల్, డిసెంబరు 22 ప్రభాతవార్త : నూతన సంవత్సర క్యాలెండర్‌ను కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన జెనిగల మహేష్ యాదవ్ ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్‌ను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి దశరథ్ నాయక్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచన సాయిలు, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, కృష్ణయ్య, మహేష్, జంగయ్య, శంకర్ నాయకులు పాల్గొన్నారు.

కొండాపూర్ సంస్కతి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఏఎంఐ టెక్నాలజీస్ సీఈవో దాసరి కిశోర్ తదితరులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఘట్‌కేసర్, డిసెంబర్ 22, ప్రభాత వార్త: క్రిస్మస్ వేడుకలను శాంతి సామరస్యంగా జరుపుకోవాలని ఏఎంఐ టెక్నాలజీస్ సీఈవో దాసరి కిశోర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కతి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎంఐ టెక్నాలజీస్ సీఈవో ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ స్ఫూర్తికి ప్రతీకగా కేక్‌కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్ జీవితం గురించి చెప్పిన వ్యాక్యాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిబడిన నృత్యాలు చూపారులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ రమాకాంత్ రెడ్డి, కళాశాల ప్రన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పూజ

పూజా కార్యక్రమంలో పాల్గొన్న శుభప్రద్ పటేల్

తాండూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త : రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. శుభప్రద్ పటేల్ కూతురు హన్వీక పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం తాండూరులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారికి అర్చన, అభిషేకం తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములు ఆలపించిన భజనకీర్తనలతో ఆలయం ప్రాంగణం మారుమోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వాముల ఆశీర్వాదాలతో సద్ది కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జెడ్పిటీసీ గౌడి మంజుల, మాజీ జెడ్పిటీసీ సిద్రాల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిద పార్టీల నాయకులు, వివిద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు

విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్, డిసెంబరు 22 ప్రభాతవార్త : కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామం, ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూపొందించిన స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మారుతున్న ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కార్పోరేట్ చదువులకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా నేటి డిజిటల్ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలు రూపొందించడం జరిగిందన్నారు.నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు అందరికి ఈ పాఠ్య పుస్తకాలను అందిస్తామని మా ఈ ప్రయత్నం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్ని కార్పోరేట్ చదువులకు ధీటుగా తయారు చేయడమే అని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి, ఉపాధ్యాయులు చంద్రయ్య, పాఠశాల ఛైర్మన్ కంగారు నర్సింహ, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ కమిటి అధ్యక్షులు నక్కపోతు మధు, ఉపాధ్యక్షుడు వల్లబ్దాసు నరసింహా, మాజీ సర్పంచ్ యాదయ్య, నక్కపోతే నరసింహా, ఎన్ఎయుఐ అధ్యక్షుడు ప్రవీణ్, సురెందర్‌రెడ్డి, నరసింహా, ప్రవీణ్, సురేష్, మహేష్, శ్రీశైలం, యాదయ్య, మల్లేష్, వెంకటేష్, నారాయణరెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నవగ్రహావిగ్రహాల ప్రతిష్టాపన

షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :
షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో గత రెండు రోజులుగా నవగ్రహా ప్రతిష్టా్పన ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. శుక్రవారం నవ గ్రహా విగ్రహాలకు ప్రాణ: ప్రతిష్టా్పన ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల నడుమ, భాజభజింత్రిల మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ యజ్ఞ, యాగాలు, విగ్రహాలకు ప్రాణప్రతిష్టా చేశారు.అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దండు అర్చనసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పర్వేద మల్లేష్, గ్రామస్థులు దండు యాదవరెడ్డి, చంద్రారెడ్డి, బాల్‌రాజ్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్పై మహేశ్వర్‌రెడ్డి

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :
విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని షాబాద్ ఎస్సై మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు మాట్లాడి భోజనం ఏ విధంగా ఉందని తెలుసుకున్నారు. అనంతరం తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థి దశ చాలా కీలకమని, మనం ఏం కావాలనుకున్నా కష్టపడి చదవాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే బాధ్యత మీపై ఉందన్నారు. శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై రాంలాల్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి

మృతి చెందిన గేదెను చూపిస్తున్న రైతు రాజు

షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త : విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని ఉబ్బగుంట గ్రామంలో చోటుచేసుకుంది. రైతు చిల్కమ్రి రాజు తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో పొలం వద్ద గేదేను మేపుతుండగా పక్కనే తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలన్నారు.

పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని కాట్రియాల సర్పంచ్ మైలారం శ్యామ్ ఓ పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేసారు. శుక్రవారం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని పేద వధువు వివాహంలో ఆయన పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠపురానికి భక్తుల పాదయాత్ర

చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త : శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చౌటకూరు నుంచి భక్తులు నంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురానికి శుక్రవారం పాదయాత్రగా బయలుదేరారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయంలో ఉత్తర ద్వార దైవదర్శనం చేసుకునేం దుకు భక్తులు ప్రతి సంవత్సరం వైకుంఠపురానికి పాదయాత్రగా వెళుతూ ఉన్నారు. గ్రామ శివారులోని శ్రీకాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కాషాయజండాలను చేతబూని ఎడ్ల బండ్లను మామిడి తోరణాలతో అలంకరించుకుని చెరుకు గడలను చేతపట్టు కుని స్వామివారిని స్మరిస్తూ పాదయాత్రను ప్రారంభించారు. భజన మండలి భక్తులు, కుటుంబసభ్యులు మంగళహారతులు ఇచ్చి పాదయాత్రను సాగనం పారు. పాదయాత్ర ఆకోలా నాందేడ్ జాతీయ రహదారిగుండా వైకుంఠపు రానికి చేరుకోనుంది. మండలంలోని కొర్పోల్ గ్రామస్థులు ఎడ్ల బండ్లను అందంగా ముస్తాబుచేసుకుని పాదయాత్రగా భక్తులు వైకుంఠపురానికి తరలివెళ్లారు.

విద్యార్థులకు టై బెల్టులు అందచేసిన సర్పంచ్

పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త: ఎల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ పబ్బతి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం టై, బెల్టులు అందచేశారు. సర్పంచ్ సొంత డబ్బులతో విద్యార్థు లకు టై, బెల్టులు అందచేసినట్లు ప్రధానోపాధ్యాయులు కొత్తూరు రాజయ్య తెలిపారు. టై, బెల్టులు అందుకున్న విద్యార్థులు సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డికి, అందుకు కృషి సల్పిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నందిత వీర్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ జైలు, ఉపాధ్యాయులు అంబికా సోని, వసంత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కుటుంబానికి స్రవంతి నవీన్‌గుప్త ఆర్థిక సహాయం

శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త: శభాష్‌పల్లి గ్రామానికి చెందిన పేదింటి కుటుంబానికి శివ్వంపేట మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నేత పులి మామిడి స్రవంతినవీన్‌గుప్త శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. శభాష్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల లక్ష్మి, లక్ష్మణ్‌గౌడ్ దంపతుల కూతురు కరుణశ్రీ వివాహానికి స్రవంతి నవీన్‌గుప్త రూ. 10 వేల అందజేయడం జరి గింది. కార్యక్రమంలో నాయకులు కె.రవీందర్‌గౌడ్, వారాల గణేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఇసారపు రాజు, వర్రె మల్లేష్‌యాదవ్,అయ్యంగారి యాదగిరి, అయ్యంగారి నర్సింలు, ప్రశాంత్, షాదుల్లా, వెంకట్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అమీన్‌పూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీ ఫర్ యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, చంద్రకళగోపాల్, ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొల్లూరు యాదగిరి, వీ ఫర్ యూ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పి. వినోద్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దత్తగిరిలో శ్రీరేణుక మాతకు బోనాల సందడి

ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త: ఈ నెల 26వ తేదీన నిర్వ హించే దత్తాత్రేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలోని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామా నికి చెందిన మహిళలు, గ్రామస్థులు శివసుత్తుల పూనకాల, పోతురాజుల విన్యాసాల మధ్య అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. బోనాలతో ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, మాతృశ్రీ అనసూయమాతలు సాదరంగా స్వాగతం పలికారు. దత్తజయంతికి ముందు రేణుకా మాతకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

సికింద్లాపూర్ దేవస్థానం హుండీ ఆదాయం రూ. 3 లక్షల 12 వేలు

శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త: మండలపరిధిలోని సికింద్లాపూర్‌లో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం 9 నెలలకు సంబంధించి హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించడం జరిగింది. హుండీ లెక్కింపులో భాగం గా దేవస్థానానికి రూ. 3,12,105 ఆదాయం సమకూరిందని దేవస్థానం పాలక మండలి తెలిపింది. అదేవిధంగా దేవస్థానానికి చెందిన వేలంపాటలో భాగంగా పులిహోర, లడ్డు, కొబ్బరికాయల వేలంపాట కూడా నిర్వహించారు. కొబ్బరికాయలు విక్రయించే హక్కును గోమారం గ్రామానికి చెందిన సింగిరెడ్డి నవీన్‌రెడ్డి రూ. 1,78,000 కైవసం చేసుకోగా, పులిహోర,లడ్డు వేలంపాటను బీరంగూడకు చెందిన టి.విశ్వనాథం రూ. 1,60,000 కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకులు రంగారావు, కార్యనిర్వహణాధికారి శశిధర్, అర్చకులు ధనుంజయశర్మ, సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచి రామారం నర్సింలు, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి పటేల్, పోలీసు సిబ్బంది మురళి పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న బస్వాపూర్ విద్యార్థులు

పుల్కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం జాతీయ స్థాయి రంగోత్సవ పోటీలు నిర్వహించారు. పోటీల్లో భాగంగా 9 రకాల పోటీలు (పేయింటింగ్, డ్రాయింగ్, ఫొటోగ్రఫీ, హ్యాండ్‌రైటింగ్) నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు 50 బహుమతులను కైవశం చేసుకున్నారు. 8వ తరగతిలో విద్యను అందుకుంటున్న సాయి వర్షిత్‌రెడ్డి హ్యాండ్ రైటింగ్‌లో 2వ బహుమతితో పాటు పాఠశాలకు 33 గోల్డ్ మెడల్‌లు 10 కాంస్య పథకాలు, 7 వివిధ రకాల బహుమతులు అందుకున్నారు. విద్యార్థులు పోటీలో తలపడేలా సహకరించిన ఉపాధ్యా యులు రజిని, బహుమతులు అందుకున్న విద్యార్థులందరిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాల తనిఖీ...

వార్త ప్రభావం

పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త: సమయానికి ముందే పాఠ శాలకు తాళం వేసి వెళ్లిపోయిన విషయాన్ని ప్రభాతవార్త ఈ నెల 22న సమయానికి రారు.. సమయ పాలన పాటించరు శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్పందించారు. ఉపాధ్యా యుడి కుటుంబ సభ్యులు అనారోగ్యంతో అవస్థల పడుతున్నందునే ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులను చికిత్స నిమిత్తం తరలించేందుకు ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి రావడంతో పాఠశాలను ముందుగా మూసివేసినట్లు హెచ్ఎం ఆరోగ్యం తెలిపారు. ఇక ముందు ఉపాధ్యాయులు సమయ పాటించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సిర్గాపూర్, డిసెంబరు 22 ప్రభాతవార్త: 2024-2025 సంవత్సరంలో 5వ తరగతిలో చదువుకునేందుకు ఆయా గురుకుల పాఠశాలల్లో దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్యామలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతితో ప్రవేశం పొందేందుకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులను జనవరి 6వ తేది లోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 11వ తేదిన విదాన్యర్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు పాఠశాలల్లోని పనిదినాల్లో సంప్రదించాలని కోరారు.

బసవ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలోగల చెన్న బసవ పట్టదేవర దేవస్థానం 134 జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా బాల్కి పీఠాధిపతి చెన్న బస్వ పట్టాదేవరు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మెమోంటో అందజేసి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. మఠాధిపతులు స్వాములు, నారాయణఖేడ్ మున్సిపల్‌కౌన్సిలర్ దారం శంకర్‌సేట్, గుండేరావు, అనిల్‌పాటిల్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు : తహసీల్దార్

శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని తహశీల్దార్ శ్రీనివాస్‌చారి హెచ్చ రించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ శివారులోగల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 19లో ఇటీవల శివ్వం పేట జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సదరు ఇళ్ల స్థలాల భూమిని చుట్టూ కడీలు వేసి బౌండరీ ఫిక్స్ చేయగా దొంతి గ్రామానికి చెందిన చెన్నగారి సత్తయ్య, మంగమ్మ దంపతులు రెండు రోజుల క్రితం కడీలను తొలగించినట్లు చెప్పారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.

షాబుద్దీన్ దర్గాను దర్శించుకున్న బిజేపి నేత

జహీరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని శేఖా పూర్ గ్రామంలోని హజ్రత్ షేక్‌శాబుద్దీన్ తుర్కీ దర్గాను శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్, భారతీయ జనతా పార్టీ నాయకులు యం జైపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. దర్గాకు చేరుకున్న బిజేపినేత జైపాల్‌రెడ్డిని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డికి దర్గాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మల్చల్మ సహకారం బ్యాంక్ చైర్మన్ ఎం.ముచ్చిరెడ్డి, నాయకులు అఫ్సర్ దిల్‌దార్ పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన విష్ణు దేవాలయాలు

మెదక్ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మార్గశిర మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా ప్రజలు భావిస్తారు. ఈ రోజు విష్ణువు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనాన్ని ఇస్తారని, రుషులు, సకల దేవతలు వైకుంఠంలోని ఈ ద్వారం ద్వారానే ఆ మహా విష్ణువును దర్శిస్తే మహా భాగ్య కలుగుతుందని భావిస్తారు. ప్రాత:కాలాన వైష్ణవ దేవాలయాలు భక్తులతో పోటెత్తుతాయి. ఈ ద్వారం ద్వారా దర్శిస్తే సకల పాపాలు, దోషాల నుండి విముక్తి కలిగి పునర్జన్మ ఉండదని, విష్ణువులో ఐక్యం అవుతారని, ఆత్మా సాక్షాత్కారం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలోని వైష్ణ దేవాలయాలు అన్ని భక్తుల రాక కొరకు ఆయా దేవాలయాల కమటీలు భక్తులు సౌకర్యార్థం వసతులు కల్పించారు. ముక్కోటి ఏకాదశి రోజు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా చలిని సైతం లెక్క చేయకుండా ప్రాత:కాలం నుండే విష్ణుమూర్తిని దర్శిస్తారు. ఆశాడ మాసంలోని ఏకాదశి రోజున సముద్రం మధ్యలో ధ్యాన యోగంలో నిమగ్నమైన విష్ణువు ఐదు నెలల తరువాత ఈ రోజున భక్తులకు దర్శనమివ్వడం విశేషం. అందువల్ల ఐదు మాసాల తరువాత ఈ విశేష కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా ఉత్తర ద్వారం ద్వారా దర్శిస్తారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహ కారం అందిస్తున్నామని, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, బచ్చుగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బీరప్ప, అక్క మహంకాళి దేవాలయం విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సుమతి, రామచందర్, పోచారం సర్పంచి జగన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

జహీరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త: ఈనెల 23వ తేదీన ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవులకు క్రిస్మిస్ వేడుకలు, విందును ఏర్పాటుచేసినట్లు తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలను విజయవంతంగా జరుపుకునేందుకు శుక్రవారం పట్టణం లోని రెవిన్యూ కార్యాల యంలో క్రైస్తవ పాస్టర్లు, మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని నిరుపేదలైన క్రైస్తవులకు కానుకలు అందచేసి విందును ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధులు, సాంఘ సేవకులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని రవీందర్ కోరారు.

యువత స్వయం ఉపాధిలో రాణించాలి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

మేడ్చల్, డిసెంబర్ 22. ప్రభాతవార్త : యువత స్వయం ఉపాధిని ఎంచుకుని జీవితంలో స్వశక్తితో ఎదగాలని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరిష్‌రావు అన్నారు. మేడ్చల్ మండలంలోని అత్వెల్లి గ్రామ శివారు రేకుల బావి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాజా హోటల్‌ను హరిష్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత తనకు నచ్చిన స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుని అందులో రాణించాలని తెలిపారు. స్వయం ఉపాధితో తన కాళ్లమీద తను నిలబడి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు కౌడె మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, నాయకులు నర్సింహారెడ్డి, శ్రవణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంచుకున్న రంగంలో రాణించాలి

యువత తను ఎంచుకున్న రంగంలో రాణించే విదంగా ప్రణాళిక బద్దంగా కృషి చేస్తూ ముందుకు సాగాలిన టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ మండలంలోని అత్వెల్లి శివార్లులో ఏర్పాటు చేసిన తాజా హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం వేచి ఉండకుండా స్వయం ఉపాధిని ఎంచుకుని అందులో రాణించాల న్నారు. ఎంచుకున్న రంగాన్ని అభివృద్ధి చేసి తన చుట్టూ ఉన్న పది మందికి పని కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు, కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి. రామకృష్ణుడు, రాజు, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

నేడు ఉత్తర ద్వార దర్శనం

చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త: ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏదాదశి)ని పురస్కరించుకుని మండలంలోని వెండికోల్ గ్రామంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. గ్రామం తోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శింకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు,.

గ్రామసభలో మాట్లాడుతున్న ఏపిఓ ప్రవల్లిక

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 22,(ప్రభాతవార్త): ఉపాది హామీ పథకాన్ని గ్రామస్తులందరు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ ప్రవల్లిక అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో ఉపాది హామీ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తమ పొలాల్లో ఉపాది హామీ ద్వార అనేక పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఉపాది హామీ పథకంలో